తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
28 మే 2026
పేజీలు : 8
Follow :

# బాలసదనం ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

○ తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు చోటు లేదు

○ పెండింగ్ భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష



**సుల్తానాబాద్,**పెద్దపల్లి, **మే 27(జనంసాక్షి) :** మే 29న నిర్వహించనున్న బాలసదనం ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. బుధవారం సుల్తానాబాద్‌లోని బాలసదనం, వృద్ధాశ్రమం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలసదనంలోని గదులు, వసతులు, పరిశుభ్రత, చిన్నారులకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. బాలసదనం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, చిన్నారులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి వృద్ధులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆహారం, వైద్యసేవలు, పరిశుభ్రత వంటి అంశాలపై ఆరా తీశారు. వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మీ సేవా ద్వారా వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సత్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో బి.డబ్ల్యూ.ఓ. వేణుగోపాల్, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరొద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఈదురుగాలుల బీభత్సం..
# అతలాకుతలమైన గ్రామలు

### అంధకారంలో పలు గ్రామాలు
### విరిగిపడ్డ భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు
### ధ్వంసమైన పశువుల పాక పైకప్పులు

**బోయినపల్లి, మే 27 (జనంసాక్షి)** మండలంలో బుధవారం రాత్రి సంభవించిన అకాల గాలివాన గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర నష్టాన్ని, భయాందోళనలను మిగిల్చింది. హఠాత్తుగా వీచిన ఈదురుగాలుల ధాటికి ప్రకృతి ఒక్కసారిగా కన్నెర్ర జేసినట్లయింది. గాలి తీవ్రత ఎంత ఘోరంగా ఉందంటే బోయిన్ పల్లి మండలం దుండ్ర పల్లి గ్రామంలో ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు సైతం ఆ ధాటికి తట్టుకోలేక నేలకొరిగాయి. గ్రామంలోని నివాస గృహాల ముందే ఉన్న సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఈదురుగాలుల తాకిడికి నిలువునా విరిగిపడ్డాయి. హైటెన్షన్ వైర్లతో కూడిన స్తంభం ఒక్కసారిగా ఇంటి ముంగిట కూలడంతో

# రైతుల ధాన్యం కొనకపోతే అధికారుల ఇండ్ల ముందు పోస్తాం

### ఎమ్మెల్యే గంగుల హెచ్చరిక

**కరీంనగర్ టౌన్, మే 27,( జనంసాక్షి)** కరీంనగర్ నియోజకవర్గంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలించారు. రెండు రోజుల్లో రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయకపోతే జిల్లా అధికారుల ఇండ్ల ఎదుట ధాన్యం పోసి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రూరల్ మండలం నగునూరు, చేగుర్తి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించిన గంగుల కమలాకర్‌కు రైతులు తమ సమస్యలను వివరించారు. నెలన్నరగా ధాన్యం కొనుగోలు కాకపోవడంతో పాటు, ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులు, సివిల్ సప్లై సిబ్బందితో మాట్లాడి గోదాంల కేటాయింపు, హమాలీల ఏర్పాటు, ట్రాక్టర్ల ద్వారా రవాణా వంటి చర్యలు చేపట్టించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమాలీలు, లారీలు వంటి మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతుల ధాన్యం వర్షాలకు తడిసిందని ఆరోపించారు. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మే 5లోపే కొనుగోళ్లు పూర్తి చేసి రైతులకు డబ్బులు చెల్లించేవారమని, కానీ ప్రస్తుతం మే చివరికి వచ్చినా 50 శాతం కూడా కొనుగోలు జరగలేదని విమర్శించారు. రెండు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయకపోతే అధికారుల ఇండ్ల ఎదుట ధాన్యం పోసి నిరసన తెలుపుతామని మరోసారి హెచ్చరించారు.





# కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**గంభీరావుపేట, మే 27 (జనంసాక్షి);** తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

### న్యాక్ ద్వారా శిక్షణ - ఉపాధి కల్పన కార్యక్రమం
### సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ సిటీ మే 27: జనంసాక్షి** నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలానికి గాను రూ. 18,000 రుసుము ఉండగా, జిల్లా యంత్రాంగం తరపున 50 శాతం రాయితీని కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులు కేవలం రూ. 9000 రుసుము(నెలకు మూడు వేల చొప్పున) మాత్రమే చెల్లించి, పై ట్రేడ్ లలో శిక్షణ పొందవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రాక్టికల్స్ తో పాటు థియరీలో నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ సందర్భంగా ఉచిత యూనిఫామ్, ఉచిత స్టేషనరీ, అధునాతన, సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్, అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లచే సమర్థవంతమైన శిక్షణ, న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందిచబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన న్యాక్ సంస్థ ద్వారా ఇదివరకు వివిధ ట్రేడ్లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూర్తి స్థాయిలో 100 శాతం **మిగతా 3లో**



## ఈదురు గాలుల దాటికి లేచిపోయిన కోళ్ల ఫారం



**ఉమ్మడి మేడిపల్లి,మే 27 (జనంసాక్షి):** భారీగా వీచిన ఈదురు గాలుల దాటికి కోళ్ల ఫారం షెడ్డు పైకప్పులు ఎగిరిపోవడంతో పౌల్ట్రీ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దుంపల అశోక్, భీమారం మండలం లింగంపేట గ్రామానికి చెందిన కంచి శంకర్ లకు చెందిన కోళ్ల ఫారంలో పైకప్పులు ఎగిరిపోవడంతో కోళ్లు మృత్యువాత పడటంతో పాటు రేకుల షెడ్డుల కు తీవ్ర నష్టం వాటిల్లింది, కంచి శంకర్ కు ఎనిమిది లక్షలు, దుంపల అశోక్ కు 6 లక్షల నష్టం వాటిలినట్టు బాధిత పౌల్ట్రీ రైతులు తెలిపారు. వ్యవసాయ పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలించి, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టం జరగడంతో ఆదుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, జగిత్యాల జిల్లా పౌల్ట్రీ ఫార్మర్ అసోసియేషన్ అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## కండ్లకు గంతలు కట్టి ప్రభుత్వానికి నిరసన తెలిపిన వివోఏలు




**ముస్తాబాద్ మే 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల సమైక్య అవరణలో కనులకు గంతలు కట్టి ప్రభుత్వానికి నిరసన తెలిపిన వివో ఏ లు తెలంగాణ ఐకెపి ముస్తాబాద్ మండల వివో ఏ లు అందరూ కలిసి 6వ రోజు నిరవధిక సమ్మె చెయ్యడం జరిగింది.ప్రభుత్వం మా సమస్యలను పరిష్కారం చేసేవరకు సమ్మెను కొనసాగిస్తాం అని మండల అధ్యక్షురాలు సుధారాణి మాట్లాడుతూ డిమాండ్లు వివో ఏ లకు కనీసం వేతనం 20,000 రూ ఇవ్వాలి. ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చెయ్యాలి.అర్హత కలిగిన వివో ఏ లకు సిసి లుగా పదోన్నతి కల్పించాలి. డిఓపి సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం 20లక్షలు కల్పించాలి.ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలి.58 జీవో. ను సవరించాలి. అని ప్రభుత్వన్నీ కోరడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమం లో రవి, మంజుల,లక్ష్మిబాయి, మంజుల, రమ్య, సరిత ,భారతి, సుమలత, దేవలక్ష్మి సరిత,రేణుక,భవాని,సరస్వతి, మండల వివో ఏ లు అందరూ సమ్మెలో ఉన్నారు.

## బొందల గడ్డను కాపాడిన తాసిల్దార్



**ముస్తాబాద్ మే 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పూర్వీకుల నుండి వస్తున్నటువంటి ఆచారం ప్రకారం బొందల గడ్డ కొన్ని సంవత్సరాల నుండి గ్రామస్తులు చనిపోతే బొందల గడ్డలో పొందబెట్టడం జరుగుతుంది అలాంటి స్థలాన్ని కొంతమంది పక్కాకు ఉన్నటువంటి రైతులు కబ్జా చేసుకోవడానికి గుర్తించి స్థానిక తాసిల్దార్ ఫారుక్ యొక్క స్థలాన్ని సర్వే చేయించి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడం జరిగింది. స్థానికులకు ఉపయోగపడే విధంగా పని చేశారని ముస్తాబాద్ పట్టణ ప్రజలు తాసిల్దార్ ఫారుక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్వే అధికారులు, జిపిఒ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆ స్థలాన్ని గుర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముక్కు మల్లయ్య, మీస సంజీవ్, కొల్లూరి మహేష్, చుంచు బాబు, చుంచు మల్లన్న, కొత్త మాదిగి నరసయ్య, ఎడ్ల మైపాల్, శీలం వెంకటేష్, శీలం దేవయ్య, పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థుల కోసం అదనపు పీఎంహెచ్ హాస్టల్స్ మంజూరు చేయాలి: డీవైఎఫ్ఐ



**కరీంనగర్ టౌన్, మే 27, ( జనం సాక్షి)** కరీంనగర్ జిల్లాలో గిరిజన విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా ఒక బాలుర, ఒక బాలికల గిరిజన కళాశాల పీఎంహెచ్ హాస్టల్‌ను మంజూరు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సర్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ప్రముఖ విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. జిల్లాలో డిగ్రీ, పీజీ, బీఈడీ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థలు ఉండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి గిరిజన విద్యార్థులు విద్యాభ్యాసం కోసం కరీంనగర్‌కు వస్తున్నారని పేర్కొన్నారు.అయితే గిరిజన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్ సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం ఒక బాలుర, ఒక బాలికల గిరిజన పీఎంహెచ్ హాస్టల్ మాత్రమే ఉండటంతో సీట్ల కొరత తీవ్రంగా ఉందన్నారు.హాస్టల్ సీట్లు దొరకక అనేక మంది విద్యార్థులు ప్రైవేట్ గదులు అద్దెకు తీసుకుని అధిక ఖర్చులతో చదువులు కొనసాగించాల్సి వస్తోందని, పేద గిరిజన కుటుంబాలపై ఇది ఆర్థిక భారం అవుతోందని తెలిపారు. కొంతమంది విద్యార్థులు వసతి సమస్యల కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాలో వెంటనే అదనంగా ఒక బాలుర, ఒక బాలికల గిరిజన కళాశాల పీఎంహెచ్ హాస్టల్‌ను మంజూరు చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన యువత విద్యా ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు నరేష్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 27: జనం సాక్షి** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం నెహ్రూ పార్కు లోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవ చేశారని,స్వాతంత్ర్య ఉద్యమంలో కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో నెహ్రూ పాత్ర కీలకమని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు గుండు పిన్ను కూడా తయారు చేయలేని స్థితిలో ఉన్న దేశం ఈ రోజు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుంది అంటే అది నెహ్రూ దూరదృష్టి వల్లనే అని,ఆయన చేసిన సంస్కరణలు దేశ ప్రజలు మరిచిపోలేరని అన్నారు.దేశంలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారని,వ్యవసాయ రంగం కొరకు ఆయకట్టలు నిర్మించారని దానికి భాక్రనంగళ్ వంటి ప్రాజెక్టులు ఉదాహరణ అని,నిజామాబాద్ జిల్లాలో కూడా శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మించి జిల్లా ప్రజలకు సాగు,త్రాగు నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.యువతకు మెరుగైన విద్య కొరకు ఐఐటీ లు, శాస్త్రీయ పరిశోధన సంస్థలు ఏర్పాటు చేశారని అన్నారు. దేశానికి సేవలు అందించిన నెహ్రూ 1964 మే 27 న కన్ను మూసారని,ఆయన చేసిన సేవలు జిల్లా ప్రజలు ఎన్నటికి మరువలేరు అని,ఆయన చూపిన మార్గంలో యువకులు నడిచి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కానీ ప్రస్తుతం దేశంలో ఉన్న బీజేపీ నాయకులు నెహ్రూ ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని,ఆకాశంపై ఉమ్మివేస్తే ఆది వారిపైనే పడుతుంది అని బీజేపీ నాయకులు గమనించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్, కో ఆప్షన్ మెంబర్ నరేంద్ర సింగ్,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,కార్పొరేటర్ నరేందర్, శివ చరణ్, జిల్లెల రమేష్,మల్యాల గోవర్ధన్,కోనేరు సాయి కుమార్,ఆడే ప్రవీణ్,రాజ్,ముశ్న పటేల్, శేఖర్,మరియు తదితరులు పాల్గొన్నారు

## చిన్న వాల్గొట్‌లో జాన్ డీర్ 4 వీల్ ట్రాక్టర్ డెమో కార్యక్రమం



**సిరికొండ మే 26(జనం సాక్షి ):** సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామంలో వెంకట సాయి మోటర్స్ భీంగల్ షోరూం ఆధ్వర్యంలో జాన్ డీర్ సంస్థకు చెందిన నూతన 4 వీల్ ట్రాక్టర్ డెమో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ రైతులు, ట్రాక్టర్ యజమానులు పెద్ద ఎత్తున హాజరై ట్రాక్టర్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో వెంకట సాయి మోటర్స్ మేనేజర్ శివరాజ్, సెల్స్ మెన్ మోహన్ పాల్గొన్నారు. తెలంగాణ జాన్ డీర్ సంస్థ మార్కెటింగ్ అసిస్టెంట్ బ్రహ్మం మాట్లాడుతూ కొత్తగా విడుదలైన ట్రాక్టర్‌లో ఉన్న ఆధునిక ఫీచర్లు, తక్కువ డీజిల్ వినియోగం, అధిక పనితీరు, రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ముఖ్యంగా రైతులు రోటోవేటర్‌ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా భూమి మెత్తబడటంతో పాటు సాగు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అలాగే పాత విధానమైన కేజవీల్ వాడకాన్ని తగ్గించి ఆధునిక వ్యవసాయ పరికరాలను ఉపయోగిస్తే సమయం ఆదా కావడంతో పాటు భూమి నాణ్యత కూడా మెరుగుపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ డెమో కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్స్ నవీన్ రెడ్డి, విజయ్, సదానంద్, ప్రేమ్ కుమార్ పాల్గొనగా, రైతులు భూమారెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే న్యావనంది గ్రామానికి చెందిన సత్యం రెడ్డి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పిలిఫ్ కూడా కార్యక్రమంలో పాల్గొని రైతులతో కలిసి ట్రాక్టర్ పనితీరును పరిశీలించారు. రైతులకు నూతన వ్యవసాయ యంత్రాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముస్తాబాద్ మే 27 (జనంసాక్షి)**
కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, నిన్నటి రోజున అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యన్ని పలుగ్రామాల్లోని ఐకేపీ సెంటర్లను పరిశిలించిన మార్కెట్ కమిటీ చెర్మెన్ తలారి రాణి నర్సింలు , మండల కాగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ఫారుక్ గారికి ఏళ్ళ బాల్ రెడ్డి కోరారు .బుధవారం ముస్తాబాద్ మండలం కేంద్రంలో . పోతుగల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు తనిఖీ చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రైతు గోస బిజెపి భరోసా అంటూ రైతుల ఆగం చేయడం తప్ప ఈ వడ్లను లక్ష మెట్రిక్ టన్నులకు 40 లక్షలు మాత్రమే కొంటుందని కేంద్ర ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు.ప్రజలను దేశం కోసం ధర్మం కోసం అంటూ బూటకపు మాటలు మాట్లాడుతూ రైతుల పై ముసలి కన్నీరు కాస్తున్నారన్నారు. వారి నమ్మవద్దని చెప్పారు.ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఏళ్ళ బాల్ రెడ్డి ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నా మని వివరించారు. తూకం వేసిన బస్తా లను జాప్యం చేయ కుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని వారు సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీస్తూ . రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా రైతులు అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి ,ఆత్మ డైరెక్టర్ కొండల్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ షారుక్, స్థానిక ఎస్సై గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రావు, ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల రాజు, గుండెలి శ్రీనివాస్, శీల ప్రశాంత్, కుమార్, మామిళ్ల ఆంజనేయులు, ఆర్ఐరఘు, జిపిఓ శ్రీనివాస్, ముస్తాబాద్ సహకార సంఘం సీఈవో భార్గవ్, పోతుగల్ సహకార సంఘం కృష్ణ, పోతుల సహ కార సంఘం కార్యదర్శి, రైతులు, తదితరులు ఉన్నారు.





## నిబంధనలకు అనుగుణంగా సిబ్బంది బదిలీల ప్రక్రియ

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (జనంసాక్షి);**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సిబ్బంది బదిలీల ప్రక్రియను నిబంధనలు అనుగుణంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఈ బదిలీల ప్రక్రియలో ముందుగా ఆయా ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వివరాలను సంబంధిత జిల్లా అధికారులు కలెక్టర్ కు అందజేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న స్థానం నుండి ఇతర స్థానాలకు పారదర్శకంగా సిబ్బందిని బదిలీ చేశామని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రక్రియలో ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలుల బీభత్సం..

# అతలాకుతలమైన గ్రామలు

స్థానికులు తృటిలో ఘోర ప్రమాదం నుండి తప్పించుకున్నారు. స్థానిక సర్పంచ్ జంగం అంజయ్య వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ వెంటనే నిలిపివేయడం తో ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. విద్యుత్ తీగలు ఇళ్లపై, దారులపై ప్రమాదకరంగా వేలాడుతుండటం తో గ్రామస్థులు తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్ళదీసినట్టు గ్రామస్తులు తెలిపారు. భారీ వృక్షాలు సైతం గాలి ధాటికి తట్టుకోలేక కూకటివేళ్లతో కదిలి ఇళ్లపై, రోడ్లపై విరిగిపడ్డాయి. ఒక పశువుల పాక పై భారీ చెట్టు కొమ్మలు విరిగిపడటంతో పూర్తిగా ధ్వంసమైంది.మరికొన్ని చోట్ల నిరుపేదలు, పశువుల పాకల రేకులు, దూలాలు గాల్లోకి లేచిపోయాయి. కేవలం గోడలు మాత్రమే మిగిలి, పైకప్పులు పూర్తిగా ధ్వంసం కావడంతో పశువుల మేత అంతా తడిసి ముద్దయ్యాయి.బాధిత ప్రాంతాలను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సందర్శించి నష్టాన్ని పరిశీలించారు.అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు ఇళ్లు, పాకలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడి ప్రమాదకరంగా మారాయి. అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి విద్యుత్ లైన్లను పునరుద్ధరించాలి. అలాగే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి విజ్ఞప్తి చేస్తున్నారు.

## శాండీ మార్కెట్ (ఎద్దుల మార్కెట్) వద్ద ప్రత్యేక తనిఖీలు

**నిజాంబాద్ జిల్లా ఇందల్వాయి మండలం లోని ( జనంసాక్షి)**
బక్రీద్ సందర్భంగా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించిన ఏసీపీ ప్రకాష్ బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణా నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపీ శ్రీ ప్రకాష్ గారు శాండీ మార్కెట్ (ఎద్దులమార్కెట్) వద్ద తనిఖీలు చేపట్టి, పశువుల కొనుగోలు? అమ్మకాల వివరాలు, రవాణా పత్రాలు మరియు అనుమతులను పరిశీలించారు. అనంతరం ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేసి, అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పశువుల రవాణా సమయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా రవాణా చేయరాదని సూచించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని అవగాహన కల్పించారు.బక్రీద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని ఏసీపీ ప్రకాష్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి ఎస్సై సందీప్, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం

**జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్**

**గంభీరావుపేట, మే 27 (జనంసాక్షి);**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.
బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర సెక్రటరీ గా కొండ్లెపు అర్జున్ నియామకం

**కోరుట్ల జగిత్యాల జిల్లా మే 27 (జనం సాక్షి) :**
టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రటరీ గా జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రానికి చెందిన కొండ్లెపు అర్జున్ మోచి ని నియామిస్తూ రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు నిన్న డిల్లీలో ఇందిరా భవన్ లో జరిగిన సమావేశంలో ఏఐసీసీ ఎస్సీసెల్ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతం నియామక పత్రాలను విడుదల చేసారు . ఈ సందర్భంగా కొండ్లెపు అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర లో ఎస్సీ ఉపకులాలను గుర్తిస్తూ నన్ను రాష్ట్ర సెక్రటరీ గా నియమించడం చరిత్రత్మాకమని అన్నారు.టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ బలోపేతం కోసం కృషి చేస్తునే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడతానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు , పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కు, 57 ఓబిఅ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే ధన్ పాల్ దంపతులు

**నిజామాబాద్ అర్బన్ మే 27 జనంసాక్షి :** ఇందూరు: కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దంపతులు బుధవారం పెళ్లిరోజును పురస్కరించుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూరు వాసులు సుఖ శాంతులతో .. ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే రైతుల కష్టాలు దూరం చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.



# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

**న్యాక్ ద్వారా శిక్షణ - ఉపాధి కల్పన కార్యక్రమం**

**సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ఉపాధి అవకాశాలు కల్పించబడినాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిక్షణ తరగతులను న్యాక్ అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ జరుపుతారని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా కృషి చేస్తారని అన్నారు.పదవ తరగతి ఆ పై విద్యార్హతలు కలిగి ఉండి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ప్రస్తుతం ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ పొందేందుకు అర్హులని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 2026 జూన్ 09వ తేదీ లోపు నిజామాబాద్ కలెక్టరేట్ సమీపంలో గల న్యాక్ కేంద్రంలో నేరుగా దరఖాస్తులను అందించవచ్చని అన్నారు. వివరాలకు న్యాక్ కేంద్రం సహాయ సంచాలకులు లింబాద్రి, సెల్ నెంబర్: 9296507557 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



## ధాన్యం కొనండి.. రైతులను కాపాడండి...




**ముస్తాబాద్ మే 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి చేతికొచ్చిన పంట నీటి పల్ కావడంతో రైతులు ఆందోళన చెందుతూ ప్రభుత్వ అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోవడంలేదని. రైస్ మిల్ నిర్వాకులు లోడ్ దించుకోకుండా ఇబ్బందుల గురిచేస్తూ ఓ పక్క లారీలు లేక వడ్ల కుప్పలు అట్లనే కల్లాలలో మునిగిపోతున్నాయి . ప్రభుత్వానికి నిరసన గా రాజీవ్ గాంధీ ప్రధాన కూడలిలో రైతన్నలు ఉదయం ఆరు గంటలకే ఆందోళనకు దిగారు. వరి కొనుగోలు కేంద్రాల్లో నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన ధాన్యం తడిసి నష్టపోతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని దండం పెట్టి వేడుకుంటూ నిరసన తెలిపారు.రైతుల ధర్నాతో ప్రధాన కూడలిలో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఒసేయ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి వరి ధాన్యాన్ని త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతింప చేయడం జరిగింది.

## అకాల వర్షానికి రైతన్నలు ఆగమాగం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 27 (జనంసాక్షి)** అకాల వర్షం రైతన్నలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది.మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం జిల్లాలో పలు మండలాల్లో రైతన్నలు ఆందోళనకు గురయ్యారు.వేములవాడ నియోజకవర్గాల పరిధిలో రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది.కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యంపై కప్పిన టార్పాలిన్ కవర్లు ఈదురు గాలులకు ఎగిరిపోవడంతో ధాన్యపు రాశులు పూర్తిగా వర్షానికి తడిసిపోయాయి.బస్తాల్లోకి నీరు చేరడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం ఆగిన వెంటనే ధాన్యపు రాశులపై నిలిచిన నీటిని రైతులు తొలగించే ప్రయత్నం చేశారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం తరలింపు ప్రక్రియ సజావుగా సాగకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.నెల రోజులుగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం,కొనుగోళ్లలో జాప్యం కారణంగానే తమ ధాన్యం వర్షానికి తడిసిపోయిందని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే పెట్టుబడులతో నష్టాల్లో ఉన్నామని,ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయకపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. యాసంగి వడ్ల కొనుగోళ్లలో ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటూ ప్రభుత్వంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని గోదంలోకి తరలించాలని రైతులు వేడుకున్నారు.

## సీఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న మోటోరోలా సెల్‌ఫోన్ రికవరీ




**కరీంనగర్ రూరల్, మే 27, ( జనం సాక్షి)** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో ట్రేస్ చేసి యజమానికి అందజేశారు. వోడ్నాల చిరంజీవి అనే వ్యక్తి తీగల గుట్టపల్లి వద్ద తన మోటోరోలా సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను ట్రేస్ చేసి చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామంలో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఫోన్‌ను యజమాని వోడ్నాల చిరంజీవికి అందజేశారు. సెల్ ఫోన్ ట్రేసింగ్‌లో కీలకంగా పనిచేసిన టెక్ టీం కానిస్టేబుళ్లు చిట్యాల రాంసాయి, సుప్రియలను సీఐ ఏ. నిరంజన్ రెడ్డి అభినందించారు.

## ఎస్ఆర్ పై అవగాహన సమావేశం బిజెపి

**ముస్తాబాద్ మే 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏ ఎమ్ ఆర్ గార్డెన్ లో బి ఎల్ ఏ 2 లకు ఎస్ ఆర్ పై అవగాహన సమావేశం ఏర్పాటు చేసి బూత్ లెవెల్ లో బి ఎల్ ఏ టు ల ప్రాముఖ్యత. ఎన్యూమరేషన్ ఫారం గురించి వివరించడం జరిగింది.భారత ఎన్నికల సంఘం ఈ సీఐ ఓటరు జాబితాను సరిచేయడానికి, అప్‌డేట్ చేయడానికి మరియు నకిలీ ఓట్లను తొలగించడానికి చేపట్టిన ఒక పెద్ద ప్రక్రియే ఎస్ ఐ ఆర్ . దీని ద్వారా ఓటర్ల వివరాలు పక్కాగా ఉంటాయి.ఓటరు జాబితాలో తప్పులు సరిచేయడం, చనిపోయిన వారి ఓట్లు తొలగించడం, చిరునామా మారిన వారి వివరాలు అప్‌డేట్ చేయడం మరియు కొత్తగా అర్హులైన వారిని చేర్చడం దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ డ్రైవ్‌లో బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఓ ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారు.పత్రాలు. మీ ఓటు తొలగిపోకుండా ఉండాలంటే ఆధార్ కార్డు, ఓటరు ఐడీ, జనన ధృవీకరణ పత్రం లేదా చిరునామా రుజువును సిద్ధంగా ఉంచుకోవాలి. గుర్తింపు లేని ఓట్లు ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు పై మార్పులు మరియు పోలింగ్ కేంద్రం



పరిధిలో మ్యాపింగ్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు విచ్చేశారు, ముఖ్య సూచనలు జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్ మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్ మీసా స్వామి, సర్దాని నందం,చిగురు వెంకన్న, బెదుర ప్రశాంత్, వేణుగోపాల్ ,వరి వెంకటేష్, దీటి సత్తయ్య,సాయి,కట్లలి లిఅజయ్,దీప,కటకం మహేష్, గంగాడి బుచ్చిరెడ్డి,శశి,అజయ్,ధను,నిఖిల్,భగత్, అనిల్ శ్రీనివాస్ రెడ్డి,నవీన్, వినయ్,రాజు,తదితరుల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రగతిపాలన -ప్రగతి ప్రణాళిక

**ధర్మపురి జగిత్యాల జిల్లా మే 27 (జనం సాక్షి) :** జగిత్యాల జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మహిళల వారోత్సవాల సందర్భంగా - 2013 పై అవగాహన కార్యక్రమంఈరోజు ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వేముల నాగలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీమతి వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ, మహిళలపై వేధింపుల నిరోధక చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండటం చాలా అవసరమని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని, సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్,వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న,వార్డు కౌన్సిలర్లుశ్రీమతి సంగనబట్ల సంతోషిని,విరవేణి నాగలక్ష్మి, జంజిరికాని సువర్ణ గారు,, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ అశెట్టి మమత , గరిగే అరుణ, మెప్మా టిఎంసి శ్రీమతి రాధా, మహిళా సంఘాల కార్యకర్తలు,మహిళా సంక్షేమ శాఖ అధికారులు,ఆశా కార్యకర్తలు,సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## రైతు పోరుబాట బిజెపి తాసిల్దార్ కార్యాలయం ముట్టడి



**ముస్తాబాద్ మే 27 (జనం సాక్షి)** వడ్ల కొనుగోలు జాప్యం ప్రభుత్వ నిర్లక్ష్యానికి దీటుగా బీజేపీ రాష్ట్రా పార్టీ రైతు పోరుబాట కార్యక్రమం లో భాగంగా ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది.ముందుగానే మోహరించిన పోలీసులు అక్కడికి చేరుకొని కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని శంతింపజేశారు.వరి కొనుగోలు విషయం లో ఇగ సహించేది లేదు అని వెంటనే నిన్న కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా లిఫ్టింగ్ చెయ్యకపోతే మరింత ఆందోళనలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్ చిగురు వెంకన్న, వేణుగోపాల్ వరి వెంకటేష్, మిస సంజీవ్, దీటి సత్యం,సాయి,కట్ల అజయ్ బట్టు దీప,కటకం మహేష్, గంగాడి.బుచ్చిరెడ్డి,శశి,అజయ్,ధను,నిఖిల్,భగత్,నవీన్,వినయ్,రాజు, ఎల్లం తదితరుల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి వెంకట్రావుపల్లి బీఆర్ఎస్ నాయకుల చేరిక




**బోయినిపల్లి, మే 27 (జనం సాక్షి)** బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ మాట్లాడుతూ వెంకట్రావుపల్లి నాయకుల చేరికతో మండలంలో కాంగ్రెస్ మరింత బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇరువాలా సంధ్యా మహేందర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ గంగాధర్ నాయక్



**సిరికొండ మే 27( జనం సాక్షి ):** హైదరాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సిరికొండ మండలానికి చెందిన జంగ్లోడి తండా సర్పంచ్ బుక్యా గంగాధర్ నాయక్ రైతుల సమస్యలను వివరించారు. సిరికొండ మండలంలోని గిరిజన తండాలలో అనేక మంది రైతులకు పోడు పట్టాలు ఉన్నప్పటికీ అధికారులు బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే వర్షాధార పంటల సాగుకు కూడా ఆటంకాలు కలుగుతున్నాయని, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలు అన్ని గ్రామాల్లో కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవడం లేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న చైర్మన్ కోదండ రెడ్డి త్వరలోనే జిల్లా అధికారులతో పాటు రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పందించాలని గంగాధర్ నాయక్ కోరారు.

## న్యావనందిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తుల వినతి



**సిరికొండ మే 27( జనం సాక్షి ):** సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో లూజ్ వైర్లు, పాడైపోయిన ఇనుప విద్యుత్ స్తంభాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ఉండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు తెలిపారు. వెంటనే విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని గ్రామానికి చెందిన మామిడి కింది మహిపాల్, వేణు, గంగారెడ్డి, దార్రాజుల మహిపాల్‌తో పాటు పలువురు యువకులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ఇనుప స్తంభాలను మార్చడంతో పాటు లూజ్ వైర్లను సరిచేసి గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోతునూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**సిరికొండ, మే 27 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని పోతునూర్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు సంఘ కార్యకలాపాల నిర్వహణ కోసం ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సీసీ సత్యానంద్, సర్పంచ్ మహిపాల్, గ్రామ మహిళలు, మహిళా సంఘ సభ్యులు, సి.ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థికంగా బలపడాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం నిర్మించడం ఆనందంగా ఉందని మహిళలు పేర్కొన్నారు. ఈ భవనం ద్వారా మహిళా సంఘ సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ పశువుల రవాణాపై

### దూద్ గామ్ చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా క్రైం మే 27: జనం సాక్షి** బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలోని దూద్ గామ్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర సరిహద్దుల ద్వారా అక్రమంగా పశువులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని , అనుమానాస్పద వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం, బ్యారికేడ్లు మరియు హెచ్చరిక లైట్లు వినియోగించడం , వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో నిలిపి తనిఖీలు నిర్వహించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చట్ట విరుద్ధంగా పశువుల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆర్మూర్ ఎ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి , మెండోరా ఎస్. ఐ సుహాసిని ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్టును అందజేసిన రిటైర్డ్ ఏడి లక్ష్మణ్



**రుద్రంగి మే 27 (జనం సాక్షి)** రుద్రంగి మండలం మానాల గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఏడి లక్ష్మణ్ నాయక్ గ్రామ యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. గ్రామ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ కిట్‌ను అందించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు లక్ష్మణ్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు యువత ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ సహకరిస్తానని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ తుమ్ జలపతి, జక్కు మోహన్, గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్,మండల అధ్యక్షుడు రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బక్రీద్ పండుగ నేపథ్యంలో మసీదులు, స్లాటర్ హౌస్‌ల పరిశీలన

- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.
- వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి.



**గోదావరిఖని, జనంసాక్షి :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదులు, స్లాటర్ హౌస్‌లను గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సంబంధిత వెటర్నరీ వైద్యుడు డాక్టర్ ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలు,ప్రభుత్వ నిబంధనలను నిర్వాహకులకు వివరించారు. వెటర్నరీ డాక్టర్ ధృవీకరణ పత్రం లేకుండా పశువులను వధించరాదని స్పష్టం చేశారు. వధ ప్రక్రియ సమయంలో పరిశుభ్రత, ప్రజారోగ్యం, చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ఇంట్లో ప్రభుత్వ సలహాదారుకు అత్మీయ అతిథ్యం





**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (జనంసాక్షి)** కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ నివాసంలో వారి ఆహ్వానాన్ని మన్నించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కుటుంబ సమేతంగా విచ్చేసి ఆతిథ్యం స్వీకరించినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కామారెడ్డి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ స్వగృహాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి – శ్రీనివాస్ దంపతులు ఆయనకు శాలువాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం షబ్బీర్ అలీ వారి ఆతిథ్యాన్ని స్వీకరించి, కుటుంబ సభ్యులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించి, కుశలప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. “తమ బిజీ షెడ్యూల్‌లోనూ ఆహ్వానాన్ని మన్నించి, తమ ఇంటికి విచ్చేసి ఆతిథ్యాన్ని స్వీకరించినందుకు గాను ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి – శ్రీనివాస్ దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.” ఈ ఆత్మీయ కలయికలో పలువురు నాయకులు ముఖ్య అనుచరులు పాల్గొన్నారు: యువ నాయకులుఇలియాజ్ సీనియర్ నాయకులు: పున్న రాజేశ్వర్, నీల నాగరాజు, ఇటుకల శ్రీనివాస్, ప్రేమ్ నాయక్, అక్షయ్, గంగాధర్, నాగార్జున, ప్రశాంత్, నితిన్, నితీష్ తదితరులు.

# సుగ్లాంపల్లి లో మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

❍ పట్టా భూములు దెబ్బతింటే జీవనాధారం కోల్పోతామంటూ రైతుల ఆందోళన





**సుల్తానాబాద్,మే 27(జనంసాక్షి) :**
మండలంలోని సుగ్లాంపల్లి శ్రీరాములపల్లి, శివారులో రోడ్డు నిర్మాణం కోసం కర్నాలకుంట (గోపాలరావు కుంట) నుంచి జేసీబీలు, టిప్పర్లతో మట్టి తవ్వకాలకు సిద్ధమైన కాంట్రాక్టర్‌ను, రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, కుంట పరిసర ప్రాంతాలు తమ సొంత పట్టా భూములని,గత మూడు దశాబ్దాలుగా వాటిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.ఈ భూముల నుంచి మట్టి తీస్తే పెద్ద గుంతలు ఏర్పడి వ్యవసాయానికి అనుకూలంగా ఉండవని,దీంతో తమ జీవనాధారం ప్రమాదంలో పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాలు ప్రారంభించకుండా గ్రామస్తులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్,తిప్పరాజు రమేష్, కౌన్సిలర్లు,గాజుల రాజమల్లు, వర ప్రదీప్ తో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.రైతులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ, గ్రామస్తులు కుంటల నుంచి మట్టి తరలింపును అనుమతించలేదు.ఈ ప్రాంతంలో కొంత ఉద్రిక్తత పరిస్థితినెలకొంది. రైతుల అభ్యంతరాలపై అధికారులు ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# పల్లె పల్లెనా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యం

❍ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ❍రాష్ట్రంలోని 33 జిల్లాల క్రీడా శాఖ అధికారులతో జూమ్ మీటింగ్

❍ గ్రామీణ స్థాయి నుండి ఒలింపిక్స్ వరకు క్రీడాకారులు ఎదిగేలా ప్రత్యేక కార్యాచరణ

❍ యువత వివిధ ప్రలోభాలకు లోనుకాకుండా ఉండేందుకే గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యత

❍ జిల్లా క్రీడాధికారి ఏ. సురేష్

❍ క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,ఎన్జీవోలు,క్రీడాభిమానులు సపోర్ట్ చేయాలని చైర్మన్ పిలుపు

**పెద్దపల్లి,మే 27(జనంసాక్షి) :**
రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని పల్లె పల్లెనా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్రంలోని 33 జిల్లాల యువజన మరియు క్రీడా శాఖ అధికారులతో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లినిర్వహించిన ఉన్నత స్థాయి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి నుంచి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ. సురేష్‌లి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ మరియు మండల స్థాయిలో ఉన్న క్రీడా స్టేడియాలను, మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి క్రీడలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, వారిని జాతీయ, అంతర్జాతీయ మరియు ఒలింపిక్స్ స్థాయి వరకు తీసుకెళ్లే విధంగా ఒక లిప్రత్యేక కార్యాచరణ ప్రణాళికనులి రూపొందిస్తున్నట్లు చైర్మన్ ఈ సందర్భంగా వెల్లడించారు.రాష్ట్రంలో క్రీడల సమగ్ర అభివృద్ధికి కేవలం ప్రభుత్వమే కాకుండా ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, క్రీడా పోషకులు, అధికారులు, ఎన్జీవోలు (చీ+ాం) మరియు వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రముఖులు క్రీడలను ప్రోత్సహిస్తూ తమ వంతు సపోర్ట్ అందించాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ. సురేష్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో క్రీడల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చైర్మన్ గారి ఆదేశాల ప్రకారం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రస్తుత రోజుల్లో యువత వివిధ రకాల ప్రలోభాలకు, వ్యసనాలకు లోనుకాకుండా ఉండేందుకే గ్రామీణ స్థాయిలో క్రీడలను పెద్దపీట వేసి ప్రోత్సహించడం జరుగుతుందని క్రీడాధికారి తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అద్భుతమైన అవకాశాన్ని, వసతులను సద్వినియోగం చేసుకొని క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సురేష్ ఆకాంక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో క్రీడా శాఖ సిబ్బంది, జిల్లా క్రీడా విభాగాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# కొయ్యకాల్లను కాల్చడం వల్ల భూమి సారవంతం తగ్గుతుంది

- తహసిల్దార్ ఎండి బసిరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శనం రావ్



**సుల్తానాబాద్,మే 27(జనంసాక్షి) :**
రైతులు కొయ్య కాళ్ళను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగిపోయి, భూమి సారవంతం పూర్తిగా తగ్గిపోతుందని,తద్వారా రైతులు నష్టపోతారని, ఎంపీడీవో దివ్యదర్శనరావు, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ సూచించారు.మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల వ్యర్థాల వినియోగం,వరి కొయ్యకాళ్ల కాల్చడం వల్ల కలిగే నష్టాలపై బుధవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శనరావులు హాజరై మాట్లాడుతూ, వరి కొయ్యలను పొలాల్లో కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. భూమిలో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి, భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.వరి అవశేషాలను కాల్చిన రైతులపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. రోటావేటర్‌తో కలియ దున్నడం ద్వారా వరి అవశేషాలు భూమిలో కలిసిపోయి సేంద్రియ కర్బనం పెరుగుతుందని,దీని వలన నేల ఆరోగ్యం మెరుగుపడి పంటలకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారినీ పైడితల్లి తెలిపారు. రైతులు వ్యవసాయ అవశేషాలను కాల్చకుండా సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి రైతు భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్, ఎంపీడీఓ దివ్య దర్శన్ రావు,మండల వ్యవసాయ అధికారినీ పైడితల్లి,ఏఈవోలు,గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు,గ్రామ పాలనాధికారులు పాల్గొన్నారు.

# మండలంలో మరో రెండు ప్రభుత్వ పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ సెక్షన్ల మంజూరు




**ఎలిగేడు,మే 27(జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు విద్యాసంవత్సరం (2026-27) నుండి ముప్పిరితోట రాములపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు,ప్రీ-ప్రైమరీ ఎల్కేజీ యూకేజీ సెక్షన్లు నిర్వహించుకోవడానికి అనుమతులు లభించాయి.గత విద్యాసంవత్సరంలో మండలంలో ఇప్పటికే 6 పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ సెక్షన్లు మంజూరు కాగా, తాజాగా మరో రెండు పాఠశాలలు మంజూరు కావడంతో ఈ సంఖ్య మొత్తం 8కి చేరింది.కొత్తగా మంజూరైన ఈ రెండు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.రూ. 1 లక్ష నిధులతో క్లాస్ రూమ్‌ల పెయింటింగ్ (రంగులు వేయడానికి) చిన్న పిల్లలకు అవసరమైన ఆటపాటల మెటీరియల్ కొనుగోలు కోసం ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున నిధులు మంజూరు కానున్నాయన్నారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడానికి ఒక ఇన్‌స్ట్రక్టర్ వారి బాగోగులు చూసుకోవడానికి ఒక ఆయా చొప్పున ప్రతి పాఠశాలలోనూ రిక్రూట్ చేయనున్నారు.ఈ సదుపాయాన్ని ముప్పిరితోట,రాములపల్లి గ్రామాల ప్రజలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని, తమ పిల్లలను ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ సెక్షన్లలో చేర్పించాలని మండల విద్యాధికారి ఏ నరేంద్ర చారి కోరారు.ఈ సందర్భంగా ముప్పిరి తోట రాములపల్లి గ్రామ సర్పంచ్‌లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు తల్లిదండ్రులు ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టిప్పర్ ఢీకొట్టడంతో యువకుడు మృతి



**సుల్తానాబాద్,మే 27 (జనంసాక్షి) :**
ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కోట నిరంజన్ రెడ్డి తన బైక్ పై నాంసానిపల్లి గ్రామ నివాసి అయినా పోతుగంటి రాజుతో ఇద్దరు కలిసి బైక్ పై కరీంనగర్ వెళుతుండగా,సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి ఎస్సారెస్పీ కెనాల్ దగ్గరికి చేరుకునేసరికి, కరీంనగర్ వైపు బూడిద లోడుతో వెళుతున్న టిప్పర్, డ్రైవరు తన వాహనాన్ని అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు కూడా కిందపడగా, కోట నిరంజన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. పోతుగంటి రాజుకు చిన్నచిన్న గాయాలయ్యాయి.ఇట్టి విషయంలో మృతుడి భార్య కోట అపర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రకుమార్ డ్రైవర్ పెంచాల రవీందర్ అన్నపూర్ణ కాలనీ ఎన్టిపిసి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు ల్యాబ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్



**సుల్తానాబాద్,మే 27 (జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ లోని 8,ప్రైవేట్ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ వంశీ ల్యాబ్ ను బుధవారం, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఆస్పత్రులలో, వైద్యం నిర్వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ప్రైవేట్ ల్యాబ్ లు సక్రమంగా నిర్వహించాలని లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎన్ఎం సరస్వతి తోపాటు ఆశా కార్యకర్త రమ పాల్గొన్నారు.

# సర్పంచ్ ని మర్యాద పూర్వకంగా కలుసుకున్న పూర్వ ఉపాధ్యాయులు

**ఎలిగేడు,మే 27(జనంసాక్షి) :**
ఎలిగేడు మండల సర్పంచ్ కప్పల ప్రవీణ్ ను తాను గతంలో పని చేసిన సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లిష్ మీడియం సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యార్థమై ఎలిగేడుకు విచ్చేసిన టీచింగ్ నాంటీచింగ్ స్టాఫ్ బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కలుసుకుని, పాఠశాలలో విధులు నిర్వహించి విద్యార్థులను క్రమ పద్ధతిలో చూసుకున్న తీరును గుర్తు చేసుకున్నారు.పాఠశాలలో ఆయన లేని లోటును విద్యార్థులు గుర్తించారని తెలిపారు.పాఠశాలలో పని చేస్తే కొంతమంది విద్యార్థులను మాత్రమే క్రమబద్ధం చేస్తారని,అదే ఒక గ్రామానికి సర్పంచ్ కావడం వల్ల అదే క్రమంలో చిన్న పెద్ద అందరినీ క్రమబద్ధీకరిస్తారని సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బెల్లం ఐలయ్యా,కుమార్,టి.సంజయ్,రాజు,సీహెచ్ రమేష్,రజిత,స్వప్న,సుమలత,ప్రత్యూష,అనూషలు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## ○ రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య

**పెద్దపల్లి,మే 27(జనంసాక్షి) :**
జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని,జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు ,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకల వేదిక ,కూర్చోవడానికి ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ఆర్ డబీ




అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు.
వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని ఆర్డిఓ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 29 సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు.ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏ సి పి.జి. కృష్ణ ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,సి విభాగం సూపరింటెండెంట్ కుమారస్వామి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,తహసిల్దార్ రాజయ్య, జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# టీజీఎస్ఆర్టీసీ కార్గో పార్శిల్ సేవల్లో 50% శాతం తగ్గింపు

**నిజామాబాద్ అర్బన్ మే 27 జనంసాక్షి**
ప్రయాణికులకు మరియు వినియోగదారులకు తెలియజేయునది నిజామాబాద్-1 డిపో కార్గో మరియు పార్సిల్ కు సంబందించిన (ఊఔఅఒంఎఓఇఆ-ఖంఖీఅఇఊ) వస్తువులను టజీబివ 29 న కార్గో కార్యాలయం ముందు (బస్ స్టాండ్) మధ్యాహ్నం 03-00 గంటలకు వేలం వేయబడును. కావున అందరు అధిక సంఖ్యలో పాల్గొనగలరని మేనేజర్ జ్యోత్స్న తెలిపారు.

# మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతి పత్రం



**పెద్దపల్లి,మే 27 (జనంసాక్షి) :**
పెద్దపల్లి పర్యటన లో భాగంగా వచ్చిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 జీవో రద్దు చేయాలని బడా బాబుల కోసం తెచ్చిన ఈ సెంటర్లైజ్ కొనుగోలు పద్ధతిని మార్చి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని ప్ర త్యక్షంగా 1500 0 మందికి పరోక్షంగా 30 వేల మందికి జీవనోపాధిని కల్పిస్తున్న పాత విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి వినతి పత్రంలో తెలియజేశారు.

# తడిసిన వరి ధాన్యం మెలకెత్తిన కూడా కొనుగోలు చేస్తాం

## కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, మే 27, (జనంసాక్షి) :**
అకాల వర్షాలకు వరి ధాన్యం నానిన, మొలకెత్తిన చివరిగింజవరకు ప్రభుత్వ బాధ్యతగా కొనుగోలు చేస్తామని రైతులు ఎవ్వరి మాటలు విని భయందోళనలకు గురికావద్దని సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్జీ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.



ఎల్లారెడ్డిపేట మండలంలో వరి ధాన్యం మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఐకెపి సెంటర్లో తడిసి రైతులు ఇబ్బందులకు గురి అయినా మాట వాస్తవమే అయిన ఎవరెన్ని అవాకులు చెవాకులు పేలిన రాజకీయాలు చేసి వాటిని పక్కనపెట్టి రైతులకు మేలుచేసే కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు. వ్యవసాయం దండుగా కాదు ఓ పండుగ అని చెప్పి ఆ రోజు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు, ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి అయ్యారని అనంతరం ఏకకాలంలో రెండు లక్షల రూణమాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తూ సన్న బియ్యం పండించిన రైతులకు ప్రోత్సాహకంగా బోనస్ ఇస్తూ పండించిన ప్రతి గింజను కొనేదిశగా ప్రయత్నం చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పుణ్యం వల్ల రైసు మిల్లర్లతో, లేబర్లతో ఇబ్బందులు ఉన్నప్పటికి వాటిని అధిగమించి రైతుల అండదండలతో ముందుకు నడుస్తూ ప్రభుత్వం రైతుల పక్షాన నిలస్తుందన్నారు. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే అకాల వర్షాలకు నానిన, మొలకెత్తిన ప్రభుత్వం బాధ్యతగా ప్రతి గింజకొని తీరుతామని రైతులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు దండంపెట్టి చెప్తునట్లు కేకే మహేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయన వెంట ఏఎంసి చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, షకీల్, రైతులు ఉన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన చికిత్స

**పెద్దపల్లి,మే 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణ కేంద్రానికి చెందిన 50 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడి భుజం (రైట్ షోల్డర్) భాగంలో ఫ్రాక్చర్ సమస్యతో జిల్లా ఆసుపత్రి పెద్దపల్లికి వచ్చారు. ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు రోగిని పరీక్షించి అవసరమైన ఎక్స్ రే మరియు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించగా భుజం ఎముక విరిగినట్లు నిర్ధారణ అయ్యింది,సదరు పేషెంట్ కి మత్తు బ్రాంకీయల్ ప్లెక్సీస్ బ్లాక్ ద్వారా మత్తు ఇవ్వాలి, మూడు రోజుల క్రితం మత్తు ఇవ్వడానికి ప్రయత్నం చేసినపుడు ఆయన ఊబకయం (120 కేజీ) వళ్ళ బ్లాక్ పనిచేయలేదు.జనరల్ అనస్థీషియాలో కూడా సదరు పేషెంట్ కు ఒక మత్తు మందు పడదు అని గమనించి, బ్లాక్ లోనే చేయాలి అని వైద్యుల బృందం నిర్ధారించారు.అనంతరం బుధవారం ప్రత్యేకంగా లోకల్ అనస్థీషియా బ్లాక్‌లో నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి ని పిలిపించి, దానికి ఒక అల్ట్రాసౌండ్ మెషిన్ తెప్పించి మత్తు ఇవ్వడం జరిగింది, మరియు ఈ శస్త్ర చికిత్స జాయింట్ షోల్డర్ లో నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులు మాత్రమే చేస్తారు. మన ఆసుపత్రిలో ఈ నైపుణ్యం కలిగిన డాక్టర్ కుమార్ గౌడ్, సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ వైద్యుల బృందం ఆధ్వర్యంలో "ఓరెఫ్ విత్ సి సి స్క్రూ ప్లేటింగ్" అనే శస్త్రచికిత్స విజయవంతం గా నిర్వహించారు.ఈ ప్రక్రియలో విరిగిన ఎముక భాగాలను సరిచేసి ఖరీదైన మరియు ప్రత్యేకమైన ప్లేట్లు, స్క్రూల సహాయంతో స్థిరపరిచారు. ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ వినయ్, డాక్టర్ మేఘన మరియు అనేస్తేషియా డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సర్జరీ చేసిన వైద్య బృందశీను ఓటి



సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో త్వరలో పైల్స్ మరియు ఫిస్టులా లాంటి కిందభాగం ఆపరేషన్స్ కి లేజర్ సర్జరీ ప్రారంభిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రజలందరూ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆర్ ఎం ఓ ని, నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదించగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

# కోట నిరంజన్ రెడ్డి ఆకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు

**సుల్తానాబాద్,మే 27(జనంసాక్షి) :**
ఓదెల మండలం మడక ఉపసర్పంచిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కోట నిరంజన్ రెడ్డి సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో బుధవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్యే విజయరమణారావు హుటాహుటిన చేరుకొని నిరంజన్ రెడ్డి ప్రార్థివ దేహాన్ని చూసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు పోలీసులను అడిగి తెలుసుకున్నారు.నిరంజన్ రెడ్డి మరణ వార్త తీవ్ర తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని నిరంజన్ రెడ్డి రెండు పర్యాయాలు మడక గ్రామంలో ఉప సర్పంచిగా ఎన్నికై ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి ప్రజల మన్నలు పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని నిరంజన్ రెడ్డి మరణం మాకు తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు మేము అండగా ఉంటామని విజయ రమణారావు,భరోసా ఇచ్చారు.



# నిరాశ్రయులను ఆదుకుంటాం

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**గన్నేరువరం, మే 27 (జనంసాక్షి):** అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఇండ్లు, షెడ్లు కూలి నిరాశ్రయులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. మంగళవారం గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో చెట్టు విరిగి యాళ్ళ మల్లవ్వ అనే మహిళ గాయపడగా, ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి వైద్య సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డ సునీల్, నాయకులు అలువాల కోటి,పారువెల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు ఈ.రాజయ్య తదితరులు ఉన్నారు.



**కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

గన్నేరువరం మండలం మాదాపూర్ లోని ఐకేపీ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి పైఅధికారులతో మాట్లాడి మక్కలని వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## సిరికొండలో రాజకీయ నాయకుల సమావేశం

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై చర్చ

**సిరికొండ, మే 27 (జనంసాక్షి):** సిరికొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై రాజకీయ నాయకులు సమావేశమై చర్చించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని నాయకులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 2002 ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని 2026 ఓటరు జాబితా పరిశీలన జరుగుతుండగా అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావాలని సూచించారు. మరణించిన వారి పేర్లు తొలగించడం, కొత్త ఓటర్లను చేర్చడం నిబంధనల ప్రకారం జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలువురికి ఓటరు నమోదు, మార్పులు, సవరణలపై పూర్తి అవగాహన లేకపోవడంతో అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి తప్పులు ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఓటరు జాబితా ప్రక్రియపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



## అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (జనంసాక్షి):** జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామంలో ఉన్న గురు రాఘవేంద్ర రైస్ మిల్‌ను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, రవాణా , మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష చేసి ప్రతి రోజు కనీసం 15 లారీల ధాన్యం దింపుకోవాలి అని మిల్లర్ లను ఆదేశించారు. అనంతరం శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌ను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ ఉండకుండా కంధకం కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను టార్పాలిన్‌లతో క్రింది నుండి పైకి, పైనుండి క్రిందకు కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్ ,సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎం శ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## కారు మోసం కేసు: నిందితుడు అరెస్ట్




**ఇల్లంతకుంట మే 27 (జనంసాక్షి)** రెండు కార్లు అమ్మకం–కొనుగోలులో మోసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇల్లంతకుంట గ్రామానికి చెందిన దయ్యాల కిషోర్ ఈ నెల 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. 22 నెలల క్రితం గంగాధర మండలం కొండన్నపల్లికి చెందిన ఉత్తం రఘు తన స్విఫ్ట్ డిజైర్ కారును ?6,10,000కు అమ్మేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ కారుపై మహీంద్రా ఫైనాన్స్‌లో అప్పటికే లోన్ ఉండగా, కిషోర్ టీవీఎస్ ఫైనాన్స్‌లో ?5,40,000 లోన్ తీసుకుని అందులో ?4,00,000 రఘు ఖాతాకు బదిలీ చేశాడు. అయితే రఘు మహీంద్రా ఫైనాన్స్ లోన్ క్లియర్ చేసి ఎన్ఓసి ఇవ్వలేదు. పైగా టీవీఎస్ ఫైనాన్స్ నుంచి వచ్చిన డబ్బును వాడుకున్నాడు. అనంతరం మహేందర్ అనే వ్యక్తి సాయంతో "టీవీఎస్ ఫైనాన్స్ కారు సీజ్ చేస్తోంది" అని చెప్పి కిషోర్ వద్ద నుంచి కారు తీసుకుని రఘుకు అప్పగించారు. ఆ తర్వాత రఘు ఆ కారును వేరొకరికి విక్రయించాడు. అదేవిధంగా కిషోర్‌కు చెందిన స్విఫ్ట్ కారును ?5,00,000కు మాట్లాడుకుని, కేవలం ?1,90,000 చెల్లించి కారు తీసుకెళ్లిన రఘు మిగతా మొత్తం ఇవ్వకుండా కారును తన వద్దే ఉంచుకున్నాడు. ఈ రెండు మోసాలపై ఫిర్యాదు అందుకున్న ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఉత్తం రఘును మంగళవారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సైసిరిసిల్ల అశోక్ తెలిపారు.



## తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

**సదాశివనగర్ (జనంసాక్షి)** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు తన సొంత స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బుధవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ తల్లి విగ్రహం నిలుస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి విగ్రహ నిర్మాణానికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా విగ్రహాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ గుర్డ శ్రీకాంత్ రావు, వార్డ్ మెంబర్లు పబ్బ సంజీవ్, కొత్తగొల్ల రమేష్, మహేష్, మాజీ ఉపసర్పంచ్ శివ, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## బక్రీద్ సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన చైర్ పర్సన్

**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (జనంసాక్షి)** బక్రీద్ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముస్లింల పవిత్ర పండుగ 'త్యాగాల నిరతి బక్రీద్'ను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసుకోవడానికి మున్సిపల్ శాఖ తరపున అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను చకచకా పూర్తి చేస్తున్నట్లు కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన ఈద్గాల వద్ద జరుగుతున్న ముందస్తు పనులను మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులతో కలిసి ఆమె స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పండుగ రోజున ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ తరపున పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.



ఈద్గాల మైదానాల పరిసరాలలో ఈ క్రింది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈద్గా పరిసరాల్లో పిచ్చిమొక్కలను తక్షణమే తొలగించాలి. బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పండుగ రోజంతా శానిటేషన్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రోడ్ల మరమ్మతులు, విద్యుత్ ఈద్గాలకు వెళ్లే దారుల్లో ఉన్న గుంతలను పూడ్చివేయాలి. వీధి దీపాలను (మున్సిపల్ లైట్లను) పునరుద్ధరించి, వెలుతురు సమస్య లేకుండా చూడాలని తెలిపారు. తాగునీటి సౌకర్యం ప్రార్థనలకు వచ్చే భక్తుల కోసం ఈద్గాల వద్ద తగిన తాగునీటి వసతిని కల్పించాలని సూచించారు."ముస్లిం సోదరులంతా బక్రీద్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత



వాతావరణంలో జరుపుకోవాలి. మున్సిపల్ అధికారులు, సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేసి గడువులోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు, అధికారులుఈ పర్యవేక్షణ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ హన్మంత్ రావు, కౌన్సిలర్లు గ్యార అఖిల, వాజీద్, అంజాద్, జావీద్, అన్వర్, లడ్డు, నిట్టు గంగాధర్, కో–ఆప్షన్ మెంబర్ అలీబిన్ అబ్బుల్లా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్యార సాయిలు, అమీర్, మున్సిపల్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, ముస్లిం మత పెద్దలు అమీర్, హైమద్ పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**సదాశివనగర్ (జనంసాక్షి)**

జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామంలో ఉన్న గురు రాఘవేంద్ర రైస్ మిల్‌ను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, రవాణా , మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష చేసి ప్రతి రోజు కనీసం 15 లారీల దాన్యం దించుకోవాలి అని మిల్లర్ లను ఆదేశించారు. అనంతరం శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌లను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ ఉండకుండా కంధకం కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను టార్పాలిన్‌లతో క్రింది నుండి పైకి, పైనుండి క్రిందకు కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్ ,సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి.ఎం శ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## గణితశాస్త్ర అధ్యాపకురాలు కస్ప శ్రీలతకు డాక్టరేట్



**సదాశివనగర్ (జనంసాక్షి)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ ) నందు గణిత శాస్త్ర అధ్యాపకురాలుగా పని చేస్తున్న కస్ప శ్రీలత హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంకా శాస్త్ర విభాగం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి పర్యవేక్షణలో "నానో ద్రవాలు, హైబ్రిడ్ నానో ద్రవాలు అయస్కాంత ద్రవగతి ప్రవాహ విశ్లేషణ " అనే అంశం పై పరిశోధన చేసి, పరిశోధన గ్రంధాన్ని సమర్పించినందుకు గాను గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలతను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, అధ్యాపకులు అభినందించారు.



## రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం..!

### గుంజపడుగు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మహేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు

**మంథని, ( జనంసాక్షి ) :**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోస పట్టించుకోకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న, శనిగలు, కందుల కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. బీజేపీ చేపట్టిన "రైతు గోస ? బీజేపీ భరోసా" కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఇప్పటికే 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది క్వింటాళ్ల ధాన్యం ఇప్పటికీ కుప్పలుగా పేరుకుపోయి ఉందని వారు ఆరోపించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత నియోజక వర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన రైతులపై కాటారం ప్రాంతంలో అక్రమ కేసులు నమోదు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీల కొరత తీవ్రంగా ఉందని వారు తెలిపారు. దీంతో ధాన్యం నిల్వలు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతున్నాయని ఈ దుస్థితి వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైడి రాకేష్, వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్, పార్టీ నాయకులు సబ్బాని సంతోష్, సామల అశోక్, బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓసీలలోని నిరుపేద మహిళల అభివృద్ధికి కృషి చేస్తా

### ఓసీ జేపీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పూసల ప్రభావతిరెడ్డి



**హుజూరాబాద్, మే 27 (జనంసాక్షి ) :**

ఓసీలలోని నిరుపేద మహిళల్లో చైతన్యం నింపి వారి అభివృద్ధికి కృషి చేస్తానని, ఓసీ జేఏసీ మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తానని ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతిరెడ్డి అన్నారు. ఇటీవల ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నికైన పూసల ప్రభావతిరెడ్డి బుధవారం మాట్లాడుతూ... ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలిగా తనకు బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన ఓసీ జేఏసీ పెద్దలకు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓసీలలోని చాలా మంది నిరుపేద మహిళలు ఉన్నారని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన సహకారం అందక ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సాధికారత, విద్యా అవకాశాలు, ఆర్థిక ప్రయోజనాలపై పోరాడుతామన్నారు. అర్హులైన పేద ఓసీ మహిళలకు ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లు, ఇతర ప్రభుత్వ రాయితీ రుణాలను ఇప్పించేందుకు ఓసీ జేఏసీ తరుపున కృషి చేస్తానని అన్నారు. ఓసీలలోని ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసం ప్రత్యేకంగా ఓసీ కార్పొరేషన్ తరహా ప్రత్యేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక ప్రాతిపదికన ఓసీ మహిళలకు విద్యా, ఉద్యోగాలలో ప్రాతినిధ్యం దక్కేలా ప్రభుత్వం చూడాలని కోరారు. రాజ్యాంగ బద్దంగా లభించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ, రంగాలలో మహిళలకు పారదర్శకంగా అమలు చేయాలని ప్రభావతిరెడ్డి డిమాండ్ చేశారు. కాగా ఓసీ జేఏసీ మహిళా విభాగంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా ప్రభావతిరెడ్డి ఎన్నిక కావడం పట్ల పలువురు మహిళలు, నాయకులు అభినందనలు తెలుపుతున్నారు.

## ఎల్లమ్మ దర్శించుకొన్న ఎమ్మార్వో

**ఇల్లంతకుంట మే 27(జనంసాక్షి )**

ఇల్లంతకుంట మండలం కందికట్కూరులో మే 27నుండి 29వరకు జరిగే ఎల్లమ్మ బోనాల జాతర సందర్బంగా బుధవారం రోజు అమ్మవారి దర్శించుకొన్న ఎమ్మార్వో తదనంతరం మాట్లాడుతు జాతరలో ఎటువంటి అవంతరాలు లేకుండా భక్తి శ్రద్దలతో జాతర జరుపుకోవాలని తహసీల్దార్ ఎస్ సురేష్ సూచించారు. తర్వాత ఎల్లమ్మ కమిటీ సభ్యులు శాల్వాతో సత్కరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**బోధన్, మే 27 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన గ్రామానికి చెందిన మీరే మోనవ్వకు బుధవారం గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ ఆర్థిక సహాయాన్ని అందించారు. మీరే మొనవ్వ బీద పరిస్థితిని గమనించిన సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ 25 కేజీల బియ్యం రెండువేల రూపాయల నగదును అందించారు. అలాగే 2వ వార్డు మెంబర్ అహ్మద్ అలీ సైతం 25 కేజీల బియ్యం 500 నగదు ఇవ్వడం జరిగింది. అయితే బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామంలో ఇంకా ఎవరైనా చేయూతను అందించాలని సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ కోరారు.

## ఈదుల్ ఆధా ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు



**కరీంనగర్, మే27 ( జనంసాక్షి)**

28వ తేదీ గురువారం ప్రారంభమయ్యే ఈదుల్ ఆధా (బక్రీద్) పండుగ సందర్భంగా 28, 29, 30 తేదీల్లో జరిగే వేడుకల కోసం మొదటి రోజు పండుగ నమాజ్ నిర్వహించే శాంతినగర్, షాహీలే నగర్ ఈద్గాహ్‌లలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ నాయకులు నేడు పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ సౌకర్యం, కరెంటు, పార్కింగ్, ఫస్ట్ ఎయిడ్ తదితర ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, లేయిక్ ఖాద్రీ, అబ్దుల్ రహేమాన్, ఎండీ చాంద్, ఆమేర్, జమిలోద్దీన్, ఎండీ హనీఫ్, షాహీనష్, అజీం, జమీల్, సలీం, జమీర్, నూర్ తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కరణలకు సర్పంచ్, ఉపసర్పంచ్ సాయం

**ఇల్లంతకుంట మే 27(జనంసాక్ష)**

ఇల్లంతకుంట గ్రామం లో హృదయ విధారక సంఘటన చోటుచేసుకుంది బంధుమిత్రులు వచ్చేవరకు మృతదేహాన్ని పెట్టు కోవడానికి కనీసం ఓ గూడు కూడా లేకపోవడంతో అత్యంత హృదయ విదారకం. పేదరికం సృష్టించిన ఈ దయనీయ స్థితిలో.. చలించిపోయిన స్థానిక యువకులు చూపిన మానవత్వం అందరి హృదయాలను కదిలిస్తోంది.

అనారోగ్యంతో పోరాడి.. అంతిమ ఘడియల్లో గూడు కరువై..

అనారోగ్యంతో రోజుల తరబడి తీవ్రంగా పోరాడిన ఇల్లంతకుంట మండల కేంద్రంలో నివసిస్తున్న కిర్తీ భారతి(65) వివాహిత చివరకు ప్రాణాలు విడిచింది. ఆమె ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిన తర్వాత, ఆ చలనం లేని దేహాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని దీనస్థితి నెలకొంది. బతికి నన్నాళ్లు కష్టాలతో సహవాసం చేసిన ఆమెకు, చనిపోయాక కూడా కనీసం ఒక ఇంట్లో ప్రశాంతంగా పడుకునే అదృష్టం లేకుండా పోయింది. మృతదేహాన్ని భద్రపరచడానికి సొంత ఇల్లు లేకపోవడంతో.. భర్త.. కూతురు ఎప్పుడో మృతి చెందడంతో..ఆ కుటుంబం పడుతున్న ఆవేదన చూసి చుట్టుపక్కల వారు కన్నీటి పర్యంతమయ్యారు.

**మానవత్వాన్ని చాటుకున్న యువజన సంఘం సభ్యులు**

ఈ హృదయ విదారక దృశ్యాన్ని చూసి స్థానిక యువకులు చలించిపోయారు. ఆ కష్టాన్ని తమ సొంత కష్టంగా భావించి వెంటనే రంగంలోకి దిగారు.

**ఆశ్రయంగా మారిన యువజన భవనం**

ఆ మహిళ మృతదేహాన్ని వీధిలో ఉంచడం ఇష్టం లేని యువకులు, గౌరవప్రదంగా ఉంచేందుకు తమ 'యువజన సంఘం' భవనాన్ని తెరిచారు.? మృతదేహం పాడవకుండా ఉండేందుకు రాత్రికి రాత్రే ఒక ఫ్రీజర్ను తీసుకువచ్చి, ఆ రాత్రంతా ఆమె దేహాన్ని భవనంలో సురక్షితంగా భద్రపరిచారు. యువకులు కూడా రాత్రంతా అక్కడే ఉండి ఏర్పాట్లు చేశారు. కీర్తి భారతి దహన సంస్కారాలకు , సర్పంచ్ మామిడి రాజు పదివేల రూపాయలు, ఉపసర్పంచ్ మూగు రాజు పంతులు ఐదు వెల నూట పదహారు అందచేశారు.

# హుజురాబాద్ డంప్ యార్డ్ రద్దుపై వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలి

## సీడీఎంఏ శ్రీదేవి గారిని కలిసి వినతిపత్రం:ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్, మే 27 (జనంసాక్షి) :** హుజురాబాద్ నియోజకవర్గంలోని సిర్సపల్లి గ్రామంలో ప్రతిపాదిత డంప్ యార్డ్ ఏర్పాటును వెంటనే రద్దు చేస్తూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో సీడీఎంఏ శ్రీదేవి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంత ప్రజలు, జేఏసీ నాయకులు, వివిధ ప్రజాసంఘాలు కలిసి డంప్ యార్డ్ రద్దు కోసం గత కొంతకాలంగా ఆందోళనలు, నిరసనలు, నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా డంప్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నించడం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య అని విమర్శించారు.డంప్ యార్డ్ కారణంగా పరిసర గ్రామాల్లో గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, చెత్త నుంచి వెలువడే విషపూరిత వాయువులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు, అంటువ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు గురయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు పాడైపోవడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమై రైతులు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. హుజురాబాద్ ప్రజల ఆవేదనను, జేఏసీ నాయకుల విన్నపాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల తరపున ఎన్నోసార్లు ప్రభుత్వ పెద్దలకు, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన జీవో లేదా అధికారిక ప్రకటన విడుదల కాకపోవడం వెనుక కారణాలు ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వెంటనే డంప్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగని ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీడీఎంఏ శ్రీదేవి గారిని కోరారు. అంతేకాకుండా, ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయకపోతే హుజురాబాద్ ప్రజలతో కలిసి మరింత ఉద్ధృతమైన ఉద్యమానికి సిద్ధమవుతానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

## కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘ జిల్లా ఉపాధ్యక్షులు బండ రమేష్..



**గంభీరావుపేట మే 27 (జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బండ రమేష్ గత కొన్ని రోజులుగా అంగన్వాడి కేంద్రాన్ని పూర్తి చేయాలని కిరాయితో ఇంట్లో నడిపిస్తున్నటువంటి అంగన్వాడి సెంటర్ త్వరగా పూర్తి చేయాలని బుధవారం రోజు కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్



**మల్యాల మే 27 (జనంసాక్షి)** తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఆలయ ఈవో అధికారులు అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శేష వస్త్రం స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.అంజనా రెడ్డి, ఏఈఓ గుండి హరిహరనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నవనాథపురం నూతన కార్యవర్గానికి సన్మానం

### - సన్మానించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్



**ఆర్మూర్, మే 27 ( జనంసాక్షి):** ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల అయ్యప్ప ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకరి గంగా మోహన్,కార్యదర్శి మ్యాకల దినేష్ కుమార్,గౌరవ అధ్యక్షులు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సలహాదారులు బారడ్ గణేష్, సభ్యులు గట్ల వినోద్, గోజూరు మహిపాల్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ నవనాథపురం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం క్లబ్ లోని జర్నలిస్టుల కోసం పనిచేయాలని కోరారు. జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిబింబించేలా సమస్య లను వెలుగులోకి తేవాలన్నారు. దీనివల్ల ప్రజలకు మేలు జరుగుతుంద న్నారు. తమ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. రాబోయే రోజులలో అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, సభ్యులు అలిశెట్టి నరేష్, ఆర్ఆర్ మోహన్, లింగారెడ్డి, సింగ్, సన్నీ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్‌కు కీర్తి తెచ్చిన కమాన్‌పూర్ పీసీ శ్రీలత

### ఆల్ ఇండియా పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్, యోగాసన పోటీల్లో కాంస్య పతకం




**మంథని, ( జనంసాక్షి ) :** హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో తెలంగాణ పోలీస్ ప్రతిష్ఠను చాటుతూ కమాన్‌పూర్‌కు చెందిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ శ్రీలత కూరపాటి విశేష ప్రతిభ కనబరిచారు. మధుబన్‌లోని వచ్చేర్ స్టేడియంలో మే 23 నుంచి 27 వరకు జరిగిన "3వ ఆల్ ఇండియా పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్ ? యోగాసన" పోటీల్లో తెలంగాణ పోలీస్ తరపున పాల్గొన్న ఆమె కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని సబ్ డివిజన్, కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పీసీ శ్రీలత కూరపాటి తెలంగాణ నుంచి ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఏకైక అథ్లెట్ కావడం విశేషం. గతంలో సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ బహుమతులు సాధించిన ఆమె, ఈసారి జాతీయ స్థాయిలో పతకం సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. శ్రీలత విజయంపై రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. విధుల్లో నిబద్ధతతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం ప్రశంసనీయమని కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతోనే ఈ విజయాన్ని సాధించగలిగారని పేర్కొన్నారు. కమాన్‌పూర్ ప్రాంతానికి చెందిన మహిళా పోలీస్ జాతీయ స్థాయిలో రాణించడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపింది.

## నిత్యాన్నదానానికి భక్తుడు విరాళం



**మల్యాల మే 27 (జనంసాక్షి)** తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని బుధవారం కోరుట్లకు చెందినవి.శ్రీరాములు కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయంలో జరిగే నిత్య అన్నదానానికి 50వేల రూ విరాళాన్ని అధికారులకు అందజేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాములకుఆలయ ముఖ్య అర్చకులు పవన్ శేషవస్త్రం కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ హరిహర్‌నాథ్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్,ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము,టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎస్ భవన పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 27 (జనంసాక్షి);** జిల్లా ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అన్ని గదులు పరిశీలించి, ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు. పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భవన పనులను వచ్చే నెల జూన్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇట్టి పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మహేష్ కుమార్, పీఆర్ డీఈఈ శ్రీనివాస్, ఏఈ సతీష్ తదితరులు ఉన్నారు.

## భూ భారతి, రెవెన్యూ సదస్సుల పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, మే (జనంసాక్షి)** సీసీఎల్ఏ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ,రెవెన్యూ సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి 2026 జూన్ 4వ తేదీ లోపు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నిర్దేశించిన గడువులోగా దరఖాస్తుల పరిష్కారం పూర్తి కాకపోతే సంబంధిత అధికారులు తమ సిబ్బందితో కలిసి ఐడీఓసీ–కలెక్టరేట్‌లో హాజరై జూన్ 5 , 6 తేదీల్లో పనులను పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా సాదాబైనామా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రెంజల్ సర్పంచుకు సన్మానం

**ఎడపల్లి, మే 27 ( జనంసాక్షి ) :** రెంజల్ గ్రామ సర్పంచ్ హన్మాండ్లు లలితను బుధవారం టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, 9 వ వార్డు నివాసి శంకర్ చారి, న్యావనంది శ్రీకాంత్, ప్రసాద్, జోగ్గరి నరేందర్ పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి:కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ బ్యూరో, మే 27 (జనంసాక్షి) :** జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫైర్ శాఖ, సఖి, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రదర్శించాలని, ఆస్తులు, రుణాల పంపిణీ సర్టిఫికెట్లు, స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీల పంపిణీ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, డిసిపి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ జగదీశ్వర్, మెప్మా పీడీ స్వరూప రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, డి ఆర్ డి ఓ. గీత, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, బీసీడీవో అనిల్ ప్రకాష్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆధునిక సాంకేతికతో క్యాన్సర్ కణతులు తొలగించవచ్చు

## సోమాజిగూడ యశోద ఆస్పత్రి రేడియోషన్ అంకాలజిస్ట్ డా. గుర్రం భరత్ చంద్ర

**కరీంనగర్ బ్యూరో, మే 27 (జనంసాక్షి) :** ఆధునిక సాంకేతికతో క్యాన్సర్ కణతులుతొలగించవచ్చని సోమాజిగూడ యశోద ఆస్పత్రి రేడియోషన్ అంకాలజిస్ట్ డా. గుర్రం భరత్చంద్ర అన్నారు. కరీంనగర్ లోని యశోద క్లినిక్ సెంటర్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐఎంఆర్, ఐజిఆర్టి, ప్రోటాన్ థెరపీ వంటి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోఉన్నాయని వీటి ద్వారా రోగికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా చికిత్సచేయవచ్చన్నారు. దేశంలో యేటా 11.6 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు, 8లక్షల సంబంధిత మరణాలు జరుగుతున్నాయని డబ్ల్యూహెచ్ ప్రకటించిందని అన్నారు. రేడియేషన్ థెరపీ విధానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తూ దీని వల్ల క్యాన్సర్ వృద్ధిని తగ్గిస్తున్నామని వివరించారు. ప్రారంభ దశలో ఉన్న ట్యూమర్లను నయం చేయడానికి రేడియోథెరపీని ఉపయోగిస్తామని, దీనికి కిమోథెరపీ ఉపయోగించడం వల్ల క్యాన్సర్ కణాలు తొలగిపోయి తిరిగి వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. ఈ అత్యాదునిక చికిత్స విధానం సోమాజిగూడ యశోదలో అందుబాటులో ఉందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్రెడ్డి, పొన్నాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం బారి నుంచి మామిడి తోటను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



**జమ్మికుంట; మే 27 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూములలో బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని రైతులు కొయ్యకాళ్లను కాలుస్తున్న క్రమంలో అగ్ని ప్రమాదం సంభవించింది. కొయ్యకాకు కాలుకుంటూ మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో సమీపంలోనే ఉన్న నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు చెందిన పది ఎకరాల మామిడి తోట వైపు మంటలు వ్యాపించాయి. వెంటనే మామిడి తోట రైతు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అప్రమత్తమై సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి అందించడంతో తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలం చేరుకొని మంటలను అదుపు చేయడంతో 10 ఎకరాల మామిడి తోట అగ్ని ప్రమాదం బారి నుండి రక్షింపబడింది. లేదంటే 10 ఎకరాల మామిడి తోట తో పాటు రెండు ఎకరాలలోని జామాయిల్ చెట్లు పలువురు రైతులకు చెందిన విద్యుత్ మోటార్లు, సర్వీస్ వైర్లు అగ్ని ప్రమాదానికి గురయ్యేవి. ఈ సందర్భంగా మామిడి తోట రైతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పొలాలలోని కొయ్య కాళ్లను కాల్చవద్దని పదేపదే చెప్తున్నప్పటికీ రైతులు పెడచెవిన పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగానే తక్షణమే స్పందించి తన మామిడి తోటను అగ్ని ప్రమాద బారి నుండి కాపాడిన అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, రాజ వెంకటరెడ్డి, అరవింద్, మహేష్, శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా రైతులు కొయ్య కాళ్లను కాలుస్తూ ఇతర రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న దృష్ట్యా గ్రామపంచాయతీలలో అందుబాటులో ఉన్న వాటర్ ట్యాంకర్లను నీటితో సిద్ధంగా ఉంచుకునేలా గ్రామపంచాయతీ పాలకవర్గాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ట్యాంకర్ల నీటితో కొంతమేరకు అగ్ని ప్రమాదాలను అదుపులోకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# మల్లాపూర్ మండలంలో నాలుగు పాఠశాలలలో పూర్వ ప్రాథమిక విద్య తరగతులకు అనుమతి మంజూరు



**మల్లాపూర్, మే27(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధిలో భాగంగా మల్లాపూర్ మండలంలోని నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుండి పూర్వ ప్రాథమిక విద్యా తరగతులు (ప్రీ-ప్రైమరీ తరగతులు) నిర్వహించేందుకు అనుమతులు మంజూరు చేసింది.

**అనుమతి పొందిన పాఠశాలలు:**

1. మండల ప్రాథమిక పాఠశాల, వేంపల్లి
2. మండల ప్రాథమిక పాఠశాల, రేగుంట
3. మండల ప్రాథమిక పాఠశాల(తెలంగాణ పబ్లిక్ స్కూల్ ), సాతారం
4. మండల ప్రాథమిక పాఠశాల, గుండంపల్లి.

అదేవిధంగా, గత విద్యా సంవత్సరంలో అనుమతి పొందిన మండల ఉన్నత ప్రాథమిక పాఠశాల, ఒబులాపూర్లో కూడా గత విద్యా సంవత్సరం నుండి ప్రీ-ప్రైమరీ తరగతులు కొనసాగించబడుతున్నాయి.ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి పై ఐదు గ్రామాలలో పూర్వ ప్రాథమిక విద్యా తరగతులు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి శ్రీ కేతిరి దామోదర్ రెడ్డి తెలిపారు.ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులను ఆయా పాఠశాలలలోని ప్రీ-ప్రైమరీ తరగతుల్లో చేర్పించాలని ఆయన కోరారు. అవసరమైన సదుపాయాలు మరియు ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేయడానికి సిద్ధంగా ఉందని కేతిరి దామోదర్ రెడ్డి మండల విద్యాధికారి, మల్లాపూర్ మండలం తెలిపారు.

# తడగొండలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## నలుగురు అరెస్ట్ నగదు, పేకముక్కలు స్వాధీనం

**బోయినపల్లి, మే 27 (జనంసాక్షి)** బోయినపల్లి మండలంలోని తడగొండ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఎస్ ఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయంలో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టుకుని 3 కార్డ్స్ పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోయినపల్లి ఎస్ ఐ ఎన్ రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో ధూంప మహేష్, శివరాత్రి పవన్, చల్లా జగన్, కుంచెం అనిల్ కుమార్‌లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,170 నగదు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వివోఏలకు మద్దతు తెలిపిన

# వికలాంగుల హక్కుల జాతీయ కమిటీ సభ్యులు



**ఎడపల్లి, మే 27 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వివోఏలకు బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వము. పరిష్కారం కోసం చర్చలకు పిలిచి చర్చించి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు. వివోఏలకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలను అందించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, వివోఏలకు సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలని, ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని జీవో 58 ను సవరించాలని వారు కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయకపోతే ఈ సమ్మెను మరింత రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. ఎన్పీఆర్డీ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల రాజు, యూసఫ్, పోశెట్టి, కొమరవ్వ, పద్మ, సరిత, సవిత. అధ్యక్షులు సుదర్శన్. కార్యదర్శి పోచయ్య. ఉపాధ్యక్షులు సుజాత. సహారా బాను. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో బొగ్గుగని కార్మిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం..





**గోదావరిఖని, జనంసాక్షి:**
హైదరాబాదులోని తెలంగాణ భవన్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి హరీష్ రావు పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి, ఎల్ రమణ,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కోల్ బెల్ట్ ప్రాంత మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్, రేగా కాంతారావు, పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, గండ్ర వెంకట రమణారెడ్డి, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు, యూనియన్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నూనె కొమురయ్య సంపత్ కుమార్ కోశాధికారి చెల్పూరి సతీష్ 11 డివిజన్ల ఉపాధ్యక్షులు కేంద్ర కమిటీ నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణి పరిస్థితి ఆందోళనలో ఉంది.ఒకప్పుడు సింగరేణి సిరులగని, ఇప్పుడు మేడిపండులా అయింది.

కాంగ్రెస్ పాలనలో సింగరేణి స్కామ్ ల గని అయిపోయింది.ఆనాడు చంద్రబాబు నాయుడు సింగరేణిలో ఉద్యోగాలు తీసేస్తే కేసీఆర్ 19వేల మందికి ఉద్యోగాలు ఇచ్చి జీవం పోశాడు.ఉద్యోగాలు ఇచ్చుడు బిఆర్ఎస్ పని అయితే, ఉన్న ఉద్యోగాలను తొలగించడం కాంగ్రెస్ పని సింగరేణిలో అందిన కాడికి కాంగ్రెస్ దోచుకుంటుంది.నైని బ్లాక్ విషయంలో కొందరు జర్నలిస్టులు జైలు వెళ్ళే పరిస్థితి వచ్చింది.సింగరేణికి కేటాయించాల్సిన డ్యూస్ అడ్డగోలుగా పెరిగిపోతుందన్నారు.

2014లో సింగరేణికి కేటాయించాల్సిన డ్యూస్ కేవలం 2 వేల కోట్లు మాత్రమే.ఆ తర్వాత యా జెన్కో నుంచి సింగరేణి 7 వేల కోట్ల డ్యూస్ మాత్రమే ఉందని,కాంగ్రెస్ రెండున్నర ఏండ్ల పాలనలో డ్యూస్ 21 వేల కోట్లకు పెరిగింది. అంటే కాంగ్రెస్ రెండున్నర యేండ్ల పాలనలో సింగరేణికి 14 వేల కోట్ల డ్యూస్ ఉంది.కరెంట్ విషయంలో సింగరేణికి కేటాయించాల్సిన 20 వేల కోట్ల డ్యూస్ పెండింగ్ లో ఉంది.రాష్ట్ర ప్రభుత్వ ఓడి కేవలం 3,200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ ఓడి కంటే సింగరేణి ఓడి 4 వేల కోట్లు.ఫిక్స్ డిపాజిట్లు ఉండాల్సిన సింగరేణి ఈరోజు ఓడి కి పోయింది.40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు స్టాక్ ఉందని సింగరేణి అఫిషియల్ వెబ్ సైట్లో చూయిస్తోంది.40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు పై ఆదాయం వచ్చిందని ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టారు.40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు విలువ 16 వందల కోట్లు.16 వందల కోట్ల బొగ్గు ఎక్కడుందో చూపించాలని టీబీజీకేఎస్ ప్రశ్నించాలి. రాజస్థాన్‌తో కలిసి పాకిస్థాన్ బోర్డర్‌లో జై షల్మీర్‌లో సింగరేణితో సోలార్ పవర్ ప్లాంట్ పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఎన్‌టీపీసి అత్యంత చౌకగా విద్యుత్ ఇచ్చేందుకు సిద్ధమైతే ఈ ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు.పిపిఎ, డిపిఆర్ అప్రూవల్ కాకుండానే సివిల్ వర్క్ స్టార్ట్ అయింది.థర్మల్ పవర్ ప్లాంట్ లేటు అవుతున్న కొద్ది కోట్లల్లో నష్టం వస్తుంది.కమిషన్‌ల కోసం ఆర్డర్‌లు ఇచ్చి పేమెంట్‌లు తీసుకున్నారు.సోలార్ పవర్ ప్లాంట్ టెండర్‌లో మొబిలైజేషన్ అడ్వాన్సులు పెట్టి, కమిషన్‌లు దండుకుంటున్నారు. ఫుట్ బాల్ సోకుల కోసం సింగరేణి డబ్బులు రేవంత్ రెడ్డి వాడుకున్నాడు.బంగారు బాతులాంటి సింగరేణిని అప్పుల కుప్పగా ఈ ప్రభుత్వం మార్చింది.కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంత్రి కిషన్‌రెడ్డికి ఒక్కటే డిమాండ్.తెలంగాణలో 40 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఎక్కడుందో ఆధారాలు చూయించాలి.కాంగ్రెస్‌కి, బిజెపి ఒకటి కాకపోతే ఈ విషయం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.బొగ్గు గనుల్లో అవినీతి జరుగుతుందని బిఆర్ఎస్ లేవనెత్తితే కేంద్రం ఒక కమిటీ వేసింది.కమిటీ ఏం తేల్చిందో పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు.

**టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్..**

రెండున్నర ఏళ్లలో సింగరేణిని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ కార్మికుల ఇచ్చిన హామీలను విస్మరించిన ఏఐటియుసి ఐఎన్టియుసి యూనియన్‌లు టీబీజీకేఎస్ పట్ల కార్మికుల్లో పెరుగుతున్న మద్దతు ఎన్నికలు ఎప్పుడైనా గెలుపు గులాబీ జెండాదే ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నికర లాభాలతో కార్మిక సంక్షేమంలో అగ్రగామిగా ఉన్న సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలోనే భ్రష్టు పట్టించి కార్మికులను గందర గోళంలోకి నెట్టివేసిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దుయ్యబట్టారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ తెలంగాణ కార్మికులపై ఉన్న ప్రేమతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించడంతో పాటు సింగరేణి అభివృద్ధికి బాటలు పరిచారని దాని ద్వారా వేలకోట్ల లాభాల్లో కంపెనీ రాష్ట్రం లోనే ప్రధానంగా నిలిచిందని వివరించారు.రెండు సంవత్సరాల క్రితం జరిగిన యూనియన్ ఎన్నికలలో 40కి పైగా బూటకపు హామీలను ఇచ్చిన ఏఐటియుసి, ఐఎన్టియుసి కాలపరిమితి ముగుస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చక కార్మికులకు తీరని ద్రోహం చేశాయన్నారు.250 గజాల ఇంటి స్థలాన్ని 20 లక్షల రుణాన్ని అందిస్తామని, పెర్క్‌పై విధించే ఇన్కమ్ ఇన్కమ్ టాక్స్ సింగరేణి ద్వారా వాపస్ ఇప్పిస్తామని నెలకు రెండు మెడికల్ బోర్డులు ఏర్పాటు చేసి అందరిని అన్ఫిట్ చేసి ఉద్యోగాలు కల్పిస్తామని బూటకపు హామీలతో గద్దెనెక్కిన యూనియన్లు ఏ ఒక్క హామీని పట్టించుకోక కేవలం తమ గడుపు కోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సింగరేణిలో అవినీతి తెచ్చు మీరడంతో కనీసం జీతాలకు సైతం అప్పులు తీసుకోవాల్సిన దుస్థితికి నెట్టవేయబడిం దని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పరిస్థితుల్లో యావత్ తెలంగాణ సింగరేణి కార్మిక లోకం కేసీఆర్ను గులాబీ సంఘాన్ని కోరుకుంటుందని గుర్తు చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాటి నుండి నేటి వరకు కార్మిక పక్షపాతిగా పని చేస్తున్నదని సంఘాన్ని మరింత బలోపేతం చేసుకోవడం ద్వారా ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన గులాబీ జెండా ఎగరడం ఖాయమని నాయకత్వాన్ని ఉత్తేచపరిచారు. సింగరేణికి ప్రభుత్వం ద్వారా రావలసిన బొగ్గు మరియు కరెంటు బకాయిలు 45 వేలకు పైగా వెంటనే చెల్లించి సింగరేణి కార్మికులకు భరోసా ఇవ్వాలని రెగ్యులర్ మెడికల్ బోర్డులు నిర్వహించాలని లేని పక్షంలో వచ్చే నెలలో ఉద్యమ కార్యాచరణ రూపొందించి కార్మికులను చైతన్యపరిచి ఒత్తిడి తీవ్రతరం చేసే కార్యక్రమాలను చేపడతామన్నారు.




## ఐటియుసిపై సోషల్ మీడియాలో వస్తున్న అబద్ధపు ప్రచారాలను నమ్మద్దు

### - ఏఐటీయూసీలో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి ఆర్‌జి-1 ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న వివిధ యూనియన్లకు చెందిన ఆకుల లక్ష్మణ్, కొప్పుల రాజు, బాలాజీ, రాజశేఖర్ తదితరులు ఏఐటియుసిలో చేరారు.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.మంగళవారం రాత్రి గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎల్లాగౌడ్ మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎఐటియుసి పై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఏఐటియుసిని సింగరేణిలో మరింత బలోపేతం చేసేందుకు కార్మిక వర్గం ముందుకు రావాలని కోరారు.ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్‌జి-1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బిట్టి వెంకటేశ్వర్లు, సివిల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అటికేటి రాజు, నాయకులు ఆకునూరి శంకరయ్య, బి.ఆర్.కె. రెడ్డి, గాండ్ల రాజయ్య, తిరుపతి, రంజిత్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా వారోత్సవాలలో డిఆర్డిఓ

మల్యాల మే 27 (జనం సాక్షి)
మండల కేంద్రములోని సెర్ప్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన ఉషోదయ మండల మహిళా సమాఖ్య జనరల్ బాడీ ప్రత్యేక సమావేశంలో డిఆర్డిఓ రఘువరన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలు స్వతంత్రంగా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపడుతుందని ఇందిరా మహిళా శక్తిలో కోటి మందిని కోటీశ్వరులు చేసే లక్ష్యంగా పని చేయాలన్నారు, బ్యాంకు ఋణాలు, స్త్రీనిధి రుణాలు,మరియు రికవరీ,ఎంటర్ ప్రైజెస్ ల ఏర్పాటు,స్కూల్ యూనిఫామ్స్ కుట్టుట, పెరటి కోళ్ళ పెంపకం, పొట్టేలు పిల్లల పెంపకం,పిఎంఎఫ్ఎంఈ యూనిట్స్,టీజిఎస్ఆర్టిసి అద్దె బస్సు వీటన్నిటి ద్వారా ఆదాయం పొంది సంఘ సభ్యులు సమాఖ్యలు లాభాలలో సాగాలని మరియు మండలాన్ని అన్ని అంశాలలో ముందుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి,ఎపియం దేవరాజ్,సీసీలు కృష్ణమోహన్,అశోక్,చిన్న మల్లయ్య, గంగరాజం,మరియు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఆర్‌జీ-1 జీఎం డి. లలిత్ కుమార్**

**జీఎం కార్యాలయంలో అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం**

**గోదావరిఖని, జనంసాక్షి ,:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2న ఆర్‌జీ-1 ఏరియాలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జూన్ 2న నిర్వహించనున్న కార్యక్రమాల షెడ్యూల్, అధికారులకు అప్పగించిన బాధ్యతలు, భద్రతా చర్యలు, వేదిక ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.జీఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో సాయంత్రం నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ప్రదర్శనలు, జానపద కళారూపాలు, సంగీత?నృత్య కార్యక్రమాలు, సాంస్కృతిక విన్యాసాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జీఎం పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కార్యక్రమాల వివరాలుజూన్ 2 ఉదయం జీఎం కార్యాలయంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు మరియు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ, తెలంగాణ అధికారిక గీతాలాపన నిర్వహిస్తారు. తర్వాత జీఎం కార్యాలయం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, సాంస్కృతిక బృందాలు పాల్గొననున్నాయి. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి



నివాళులర్పిస్తారు.ఈ సమీక్షా సమావేశంలో ఎస్‌వో టు జీఎం చంద్రశేఖర్, ఎసీఎంఓ డాక్టర్ అంబిక, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, ఎల్. రమేష్, ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఏజీఎంలు అంజనేయులు, రాంమోహన్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, డీజీఎంలు వరప్రసాద్, జితేందర్ సింగ్, ధనలక్ష్మి భాయ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు సురేష్, రాజేష్, బ్రహ్మాజీ రావు, హనుమంతరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.